# తౌహీద్ – నాల్గవ స్థాయి

## منهج التوحيد - المستوى الرابع

[ لغة التلغو ]

అనువాదం : ముహమ్మద్ కరీముల్లాహ్

ترجمة : محمد كريم الله

పునర్విమర్శ : అబ్దుల్లాహ్ రెడ్డి

مراجعة : عبدالله ردي

రబ్వా జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

# (التـــوحيـــد- 4)

# అత్-తౌహీద్-4

# At-Touheed - 4

| సంఖ్య | విషయసూచిక | పేజీ |
|---|---|---|
| 1 | వసీలా(ఆధారము లేదా మధ్య వర్తిత్వము) తీసుకొనుట | 3 |
| 2 | చేతబడి (జాదు) మరియు జోతిష్యము | 14 |
| 3 | స్థలములు, పటములు మరియు జీవించిఉన్న లేక మరణించిన మానవుల నుండి బర్కత్ (శుభము) కోరడం | 21 |
| 4 | అల్లాహ్ యొక్క షరీఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట - 1 | 25 |
| 5 | అల్లాహ్ యొక్క షరీఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట - 2 | 30 |
| 6 | అల్లాహ్ యొక్క షరీఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట - 3 | 33 |
| 7 | స్నేహము, బంధాలు - తెగతెంపులు | 37 |
| 8 | ధర్మాన్ని పరిహాసమాడుట | 47 |
| 9 | మార్గ భ్రష్టులైన కొన్ని కూటములు – సూఫీలు, ఖాదియానీలు, షిఅ వగైరా | 49 |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

# التوسل

# వసీలా (ఆధారము లేదా మధ్య వర్తిత్వము ) తీసుకొనుట

**వసీలా రెండు రకాలు:**

**1 :** దైవ ప్రసన్నత మరియు స్వర్గ ప్రాప్తి కోసం అల్లాహ్ ను ఆరాధించడం, అర్థించడం.

**2** : సహాయాన్ని అర్థించడం. ఇది ఆరు రకాలు.

1. **అల్లాహ్ యొక్క ఉత్తమ మైన అన్ని నామములతో లేక ఏదో ఒక నామము తో వసీలా (ఆధారము) తీసుకొనుట (అల్లాహ్ యొక్క ఉత్తమ మైన నామములను పేర్కొని అల్లాహ్ ని అర్థించుట)**

ఉదాహరణకు సహీ హదీసులో తెలుప బడినవిధంగా అల్లాహ్ యొక్క ఉత్తమ మైన నామముల ఆధారంగా కష్ట సమయములలో అల్లాహ్ ను ఇలాంటి వాఖ్యాలతో అర్థించాలి :

"اللهم إني عبدك ابن عبدك"

**" ఓ అల్లాహ్ నేను నీ దాసుణ్ణి మరియు నీ దాసుడి కుమారుడ్ని"**

"**بكل اسم هو لك**"

నీయొక్క ప్రతి నామము తో

**"నేను నీయొక్క ప్రతి శుభ నామముతో నిన్ను అర్ధిస్తున్నాను "**

**وَلِلَّهِ الأَسْمَاءُ الْحُسْنَى فَادْعُوهُ بِهَا** - الأعراف : **180**

అల్లాహ్ యొక్క శుభ నామములన్నీ మహోన్నత మైనవి కావున వాటితో ఆయనను అర్ధించండి. **(7-180)**

**అల్లాహ్ యొక్క ఏదో ఒక ఉత్తమ నామముతో అల్లాహ్ ని అర్ధించాలి. ఉదాహరణకు:**

" ఓ క్షమించే వాడా నన్ను క్షమించు ,ఓ కరుణించే వాడా నన్ను కరుణించు, ఓ దయ చూపుటను ప్రేమించే వాడా నా పై దయచూపు " ఈ విధంగా అల్లాహ్ యొక్క ఏదో ఒక శుభ నామముతో అల్లాను అర్ధించ వచ్చును.

**2.** అల్లా యొక్క **గుణగణాలు**, ఆయన అధికారాన్ని, అనంత సామర్ధ్యాన్ని సూచించే నామములను వసీలాగా తీసుకోవచ్చు.

దీనిని ఇలా పలకాలి - ఓ అల్లాహ్ నేను నీ సుభ నామములతో మరియు నీ ఉత్తమ గుణగణాలతో మరియు నీ కున్న సకల అధికారముల ప్రాతి పదికగా నిన్ను ఆర్ధిస్తున్నాను.

ఇలా కూడా పలకవచ్చు:

"أعوذ بعزة الله وقدرته **من** شر **ما أجد وأحاذر**" **(مسلم)**

**నేను అల్లా యొక్క మహోన్నతతమైన గౌరవం మరియు అనంతమైన సమర్ధత సాక్షిగా(నాకు జరగగలిగే) కీడు, హాని నుండి ఆయన శరణు వేడుకుంటున్నాను.**

**నష్టము నుండి రక్షించగలిగే సమర్ధత కేవలం అల్లాకు మాత్రమే ఉన్నాడనే విషయాన్ని మనం ఎప్పుడూ మరువకూడదు.**

తవస్సుల్ యొక్క మరొక ఉదాహరణ :

**"اللهم صل على محمد وعلى آل محمد"**

"ఓ అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై మరియు ఆయన సంతతి పై కారుణ్యం ప్రసాదించు ఏ విధముగా ఐతే నీవు ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాంపై ఆయన సంతతి పై కారుణ్యం ప్రసాదించావో "

అంటే అల్లాహ్ కు కారుణ్యం ప్రసాదించే అధికారము మరియు సమర్ధత ఉన్నాయి కాబట్టి ఏ విధంగానైతే ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాంపై ఆయన సంతతి పై కారుణ్యం ప్రసాదించడో అదే విధముగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై మరియు ఆయన సంతతి పై కూడా కారుణ్యం ప్రసాదించ మని అల్లాను ఆర్ధిచాలి.

3. **మన విశ్వాసము** ప్రాతిపదికగా అల్లాహ్ ను అర్ధించడం:

"ఓ అల్లాహ్ నేను నిన్ను విశ్వసించాను మరియు నీ ప్రవక్తను విశ్వసించాను నువ్వు నాకు -------- ప్రసాదించు ". అల్లాహ్ తన దివ్య గ్రంథంలో ఇలా సెలవిస్తున్నాడు.

"إِنَّ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالأَرْضِ وَاخْتِلافِ اللَّيْلِ وَالنَّهَارِ"...
"رَبَّنَا إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِي لِلإِيمَانِ أَنْ آمِنُوا بِرَبِّكُمْ فَآمَنَّا رَبَّنَا فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّئَاتِنَا"(3-190-193)

భుమ్యాకాశాలను సృష్టించుటలో మరియు రాత్రింబవళ్ళు కల్పించుటలో విజ్ఞానవంతులకు ఎన్నో సూచనలు కలవు ----- .

ఓ మా ప్రభూవా హితబోధ చేసే అతను మీ ప్రభువును విశ్వసించండి అని హితబోధ చేస్తుండగా మేము విన్నాము మరియు విశ్వసించాము. ఓ మా ప్రభూ*!* మా పాపములను మన్నించు , మా చెడులను మా నుండి దూరము చేయి మరియు మా మృత్యువును సజ్జనులతో బాటు గావించు*!*}

వీరు రువిశ్వాసాన్ని వసీలాగా తీసుకొని పాపముల క్షమాపణ వేడు కున్నారు.

అంటే అల్లాహ్ ను మరియు ప్రవక్తను విశ్వసించుట ద్వారా లేదా విధేయత చూపుటను వసీలాగా తీసుకొని క్షమాపణ వేడు కొనవచ్చు.

4.**తమ దీనావస్థను** మరియు దానోహాన్ని అల్లాహ్ కు విన్నవించుకుంటూ అల్లాహ్ ను అర్ధించ వచ్చు.

"ఓ అల్లాహ్ నేను బీద వాడిని నా అవసరములను తీర్చు ".

మూసా అలైహిస్సలాం ఇద్దరి బాలికల జంతువులకు నీరు త్రాగించి , ఆతరువాత ఒక చెట్టు నీడన కూచ్చుని చేసిన దుఆ కూడా అలాగే ఉంటుంది.

(28-24). "رَبِّ إِنِّي لِمَا أَنزَلْتَ إِلَيَّ مِنْ خَيْرٍ فَقِيرٌ"

**"ఓ నా ప్రభువా ! నీవు నా కోసం ఏ మంచినైతే అవతరింపజేసి ఉన్నావో(ఇప్పుడు) నాకు దాని అవసరం ఉంది".**

ఇచ్చట తన ఏ అవసరాన్ని పేర్కొన లేదు , ఈవాక్యములో తన దీనమైన స్థితిని అల్లాహ్ ముందు పేర్కొంటూ అల్లాహ్ యొక్క కారుణ్యాన్ని, దయను మరియు ఉపాధిని ప్రసాదించమని అర్థించబడినది.

5. కష్టంలో ఉన్నప్పుడూ అల్లా యొక్క **మంచి దాసుడైన** ఒక వ్యక్తిని తమ కోసం దుఆ చేయవలసినదిగా కూడా అడగవచ్చు.

'ముస్లిం' హదీసులో ఇలా ప్రస్తావించబడినది:

ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ఖుత్బా ఇస్తుండగా మస్జిద్ లో ప్రవేశించి ఇలా వేడుకున్నాడు:

ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా ! (వర్షాలు లేక) మాజంతువులు మృతి చెందు చున్నవి, భూమి బీటలు పడి పోయినది , దయ చేసి వర్షం కురిపించమని అల్లాహ్ ను దుఆ చేయండి.

అనస్ రజి అల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త తన రెండు చేతులను పైకి లేపి ఇలా దుఆ చేశారు (مسلم) "**اللهم أغثنا، اللهم أغثنا، اللهم أغثنا**" – భావం - " యా అల్లాహ్ మాపైవర్షం కురిపించు! యా అల్లాహ్ మాపైవర్షం కురిపించు! యా అల్లాహ్ మాపైవర్షం కురిపించు!" అనస్ రజి అల్లాహు అన్హు మళ్ళీ ఇలా

తెలిప్యారు " అల్లాహ్ యొక్క ఔన్నత్యం , మేము ఆకాశంలో ఎటువంటి మబ్బులు చూడలేదు మరియు సిలా పర్వతమునకు మాకు మధ్య ఎటువంటి కట్టడమూ లేదు అంతలో సిలా పర్వతము వెనుక నుండి పెద్ద మబ్బులు వచ్చి మా పై కమ్ముకున్నవి మరియు విపరీతమైన వర్షం కురిసింది , ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తడుచు కుంటూ వెళ్యారు'' .

6. తాము చేసిన **పుణ్యకార్యములను** వసీలాగా తీసుకొని అల్లాహ్ ను అర్ధించడం:

దీని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు " ఒక సారి ముగ్గురు వ్యక్తులు ప్రయాణంలో ఉండగా భారీవర్షం మొదలయింది, దాంతో వారు తల దాచుకోవడానికి ఒక గుహలోకి వెళ్లారు, అంతలో ఒక పెద్ద రాయి ఆ గుహ ముఖ ద్వారాన్ని మూసివేస్తూ ద్వారానికి అడ్డుగా వచ్చి పడింది, దానితో గుహ ముఖద్వారం మూసుకు పోయింది. ఇక వారు బయటకు రావడానికి దారి లేకుండా పోయింది .

వారు ముగ్గురూ ఇక అల్లాహ్ తప్ప మరెవరూ మమ్మల్ని కాపాడలేరని మరియు తాము అల్లాహ్ యొక్క సంతుష్ఠత కొరకు చేసిన పుణ్య కార్యాలను అల్లాహ్ ముందు విధేయతతో ప్రస్తావించి (తన పుణ్య కార్యాల ఆధారముతో) ఈ ఆపదనుండి కాపాడమని విన్నవించు కోవాలని నిశ్చయించుకున్నారు.

'మొదటి వ్యక్తి ఇలా విన్నవించు కున్నాడు .' ఓ అల్లాహ్ నేనొకతనిని ఒక ఫరఖ్ (మూడు సాల బియ్యం/ధాన్యం)పై కూలీ కొరకు వుంచుకొన్నాను, అతను ఆపని పూర్తి చేసి కూలీ తీసుకోకుండానే వెళ్ళి పోయాడు. నేను ఆ ధాన్యాన్ని నాటి పండిన పంటతో ఆవులను కొన్నాను .

కొంత కాలం తర్వాత అతను వచ్చి నా కూలీ నాకు ఇవ్వమని అడిగాడు . నేనతనిని ఆ ఆవులు తీసుకొని వెళ్ళు అన్నాను. అతను, ఓ అల్లాహ్ దాసుడా నాతో ఎగతాళి ఎందుకు చేస్తున్నావు నాకు ఇవ్వవలసినది ఒక ఫరఖ్ బియ్యం మాత్రమే గదా అన్నాడు. నేనతనిని అవి ఒక ఫరఖ్ బియ్యంతో సంపాదించినవే, అవి తీసుకొని వెళ్ళు అన్నాను. అతను ఆ ఆవులన్నీ తీసుకొని వెళ్లారు. అతను అల్లాహ్ ను ఇలా విన్నవించు కున్నాడు. ' ఓ అల్లాహ్ నేను నీ భయభక్తులతో నీ స్వీకార యోగ్యం కొరకు ఇలా చేసి ఉంటే , నీవు ఈ రాయిని తొలగించు.' అని వెదుకున్నాడు. అప్పుడు ఆ రాయి కొంచెం పక్కకు జరిగింది.

రెండవ వ్యక్తి ఇలా విన్నవించు కున్నాడు : ఓ అల్లాహ్ నాకు ముసలి తల్లిదండ్రులు ఉండేవారు, నేను వారికి ప్రతి సాయంత్రము మేకలను మేపుకొని వచ్చి వాటి పాలు తీసి మొదట వారిని త్రాగించి ఆ తర్వాత నా పిల్లలకు త్రాగించే వాడిని , కాని ఒకరోజు నేను మేకలను మేపుకొని వచ్చేసరికి చాలా ఆలశ్యమైంది, దానితో వారు నిద్ర పోయారు , నేను వారిని నిద్ర నుండి లేపడం ఇష్టం లేక పాలు గిన్నె పట్టుకొని నా భార్యా పిల్లలు ఆకలితో రోదిస్తున్నప్పటికీ వారు నిద్ర నుండి

మేల్కొంటారని వారికి పాలు త్రాగించిన తర్వాతనే నా భార్యా పిల్లలకు త్రాగించాలని వేచి ఉన్నాను, అలాగే తెల్లవారు అయిపోయినది.

ఓ అల్లాహ్ నేను నీ భయభక్తులతో నీ స్వీకార యోగ్యం కొరకు ఇలా చేసి ఉంటే, నీవు ఈ ఆపద నుండి మమ్మల్ని కాపాడు.' అప్పుడు ఆ రాయి ఇంకొంచెం పక్కకు జరిగింది.

మూడవ వ్యక్తి ఇలా విన్నవించు కున్నాడు" ఓ అల్లాహ్ నాకు ఒక బాబాయి కూతురు ఉండేది , ఆమెను నేను చాలా ప్రేమించే వాడిని , నేను ఆమెను చెడుకు పిలిచినపుడు నిరాకరించేది, కాని ఒక సారి ఆమెకు డబ్బు అవసరముండి వంద బంగార నాణ్యాలు ఇస్తే చెడుకి అంగీకరించింది ,నేను ఆమెను చెడుకు సమీపించి నపుడు ఆమె ఓ అల్లాహ్ దాసుడా అల్లాకు భయపడు అంది, అంతటితో నేను ఆమెతో చెడు చేయకుండా ,ఆ బంగారు బంగార నాణ్యాలు కూడా వాపసు తీసుకోకుండా వదిలేశాను. ఓ అల్లాహ్ నేను నీ భయభక్తులతో నీ స్వీకార యోగ్యం కొరకు ఇలా చేసి ఉంటే, నీవు ఈ రాయిని తొలగించు అని. అప్పుడు ఆ రాయి పూర్తిగా పక్కకు జరిగింది. దానితో వారు బయటకు రాగలిగారు. (బుఖారి మరియు ముస్లిం)"

( ఎవరైనా సరే అల్లాను నేరుగా ఏ మధ్యవర్తిత్వమూ లేకుండా అర్థించాలి లేక అల్లాహ్ యొక్క స్వీకరణ కొరకు చేసిన పుణ్య కార్యములను అల్లాహ్ ముందు విధేయతతో ప్రస్తావించి (ఆధారము(వసీలా)తో) అల్లాహ్ యొక్క సహాయము అర్థించాలని ఈ హదీసు ద్వారా స్పష్టమవుతున్నది.

అయితే మరణించిన వారిని లేదా బ్రతికున్నా కూడా అక్కడ హాజరు లేని వారిని వసీలాగా తీసుకో కూడదు. (నేరుగా లేదా ఫోనులో అడిగి దుఆ కోసం అడగవచ్చు) అలాగే దైవ దూతలు, దైవ ప్రవక్తలు తదితర వాటిని కూడా వాసీలగా చేయకూడదు. ఇస్లాంలో ఇది నిషిద్ధమైనది మరియు అది బహుదైవారాధన అవుతుంది అని ఇస్లాం బోధించింది.

అలాగే ఎవరైనా ఓ అల్లాహ్ నేను నాతల్లిదండ్రులతో సత్ప్రవర్తన చేసినందుకు గాను నాసంతానము కూడా నాతో సత్ప్రవర్తన చేయునట్లు వారికి సన్మార్గము చూపు అని అర్థించడం ధర్మబద్ధమైనది. దీనిలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఇది కూడా సద్కార్యంతో వసీల అడగడమే.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వసీలాగా తీసుకొని అల్లాకు వేడుకోవడం షరీయత్'లో లేనే లేదు. వ్యక్తిగతంగా ప్రవక్త (స) వారి కార్యాలు వారికి లాభిస్తాయి కానీ వేరేవారికి కాదు. అనగా ప్రవక్త (స) వారు చేసి ఉన్న ఏదైనా మంచి కార్యాన్ని మా కోసం వసీలాగా ఉపయోగించుకోలేము. మనకోసం మనం చేసిన మంచి కార్యాలు మాత్రమే పనిచేస్తాయి కానీ ఇతరులు చేసుకున్న మంచి కార్యాలను మేము వసీలాగా చేసుకోలేము.

ఉమర్ రజి అల్లహు అన్హు యొక్క ఖిలాఫత్ లో వర్షాలు ఆగిపోయినప్పుడు ఉమర్ రజి అల్లహు అన్హు వారు ఇలా దుఆ చేశారు. యా అల్లాహ్ మేము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బ్రతికి ఉన్నపుడు వర్షం కొరకు ఆయనతో దుఆ చేయించే వారము , ఇప్పుడు ఆయన బ్రతికి లేని కారణముగా ఆయన బాబాయి అబ్బాస్

రజి అల్లహు అన్హు తో దుఆ చేయించుచున్నాము, ఓ అల్లా మా దుఆను స్వీకరించు.

అబ్బాస్ రజి అల్లహు అన్హు తనచేతులెత్తి వర్షం కొరకు దుఆ చేసిన పిదప అల్లా దయవల్ల వర్షం కురిసింది.

దీని ద్వారా మరియు ఇతర సంఘటనల ద్వారా మనకు చాలా స్పష్టంగా తెలిసేదేమిటంటే ప్రవక్త అనుచరులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బ్రతికి ఉండగా ఆయనతో దుఆ చేయించారు గాని ఆయన మరణించిన తర్వాత ఆయనను దుఆ చేయమని గాని లేక ఆయన సమాధి వద్దకు వెళ్ళి ఆయనను అర్ధించడం గాని చేయలేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రియ అనుచరుల తరం మరియు ఆ తరువాత కొన్ని తరాల వరకూ వారెవరూ ఇలా చేసినట్టు ఎక్కడా కూడా ఒక్క ఆధారం కూడా దొరకదు.

దీనితో అమాయకులచేత గావించబడుతున్న మధ్యవర్తిత్వపు విగ్రహారాధన, సమాధి ఆరాధన, పుణ్యపురుషుల ఆరాధనలన్నీ స్పష్టమైన బహుదైవారాధనయే అని రుజువవుతుంది.

అల్లాను కాక ఎవరిని అర్ధించినా అది స్పష్టమైన బహుదైవారాధనే అవుతుంది, కేవలం మధ్య వర్తిత్వం తీసుకున్నా కూడా ఇది బహుదైవారాధన అవుతుందని షరీయత్ ద్వారా చాలా స్పష్టంగా తెలుస్తోంది.

తన దివాయ గ్రంధంలో అల్లా ఇలా సెలవిస్తున్నాడు( 46 -5 )

وَمَنْ أَضَلُّ مِمَّنْ يَدْعُو مِنْ دُونِ اللَّهِ مَنْ لا يَسْتَجِيبُ لَهُ إِلَى يَوْمِ الْقِيَامَةِ وَهُمْ عَنْ دُعَائِهِمْ غَافِلُونَ - 46 -5

అల్లాను కాక ప్రళయదినం వరకూ కూడా జవాబు ఇవ్వలేని మరయు వాటిని అర్ధించబడుతున్నట్లు కూడా తెలియని వాటిని అర్ధించేవారి కంటే అజ్ఞానులెవరూ ? (46 -5 ).

అంతే గాక ఎవరినైతే అర్ధిస్తున్నారో ప్రళయదినంరోజు వారు తమను అర్ధించుటను నిరాకరిస్తారు.

وَإِذَا حُشِرَ النَّاسُ كَانُوا لَهُمْ أَعْدَاءً وَكَانُوا بِعِبَادَتِهِمْ كَافِرِينَ( 6- 46 )

ప్రళయదినంరోజుమానవులందరూ జమ చేయబడినపుడు అర్ధించబడినవారు అర్ధించిన వారి శత్రువులగుదురు మరియు వారిని అర్ధించబడుటను నిరాకరిస్తారు.

దీనిని బట్టి వీరు వేటినైతే అర్ధిస్తున్నారో వాటికి వారు అర్ధించబడుతున్నట్లు కూడా తెలియదు అందువలన దానిని వసీలా (మధ్యవర్తిత్వము) అనడానికి వీలు లేదు . అది బహు దైవారాధనే అవుతుంది. అటువంటి వారిని అల్లాహ్ అవిశ్వాసులని పేర్కొన్నాడు.

وَمَنْ يَدْعُ مَعَ اللَّهِ إِلَهًا آخَرَ لا بُرْهَانَ لَهُ بِهِ فَإِنَّمَا حِسَابُهُ عِنْدَ رَبِّهِ إِنَّهُ لا يُفْلِحُ الْكَافِرُونَ"- 23 -117

{ఎవరైనా అల్లాతో బాటు వేరే ఎవరిని అర్ధించినా , దానికి ఏఆధారము లేని కారణముగా అతను అర్ధించిన వరితోనే లేపబడతాడు, నిశ్చయముగా అవిశ్వాసులు ఉత్తీర్ణులు కాజాలరు*!*}.

ఇచట అల్లాహ్ వారిని అవిశ్వాసులు అని పేర్కొన్నాడు .

## السحر- والكهانة – والعرافة

# చేతబడి (జాదు) మరియు జోతిష్యము

**ఇది ఒక హేయమైన, నిషిద్ధమైన క్రియ, దీనినిబహుదైవారాధకులే చేస్తారు.**

**1. చేతబడి (జాదూ)-** అవాస్తవాన్ని వాస్తవంగా చూపుతుంది. షైతాను సహాయముతో చేయబడే ఈ క్రియ మనిషి శరీరం మరియు మనస్సు పై ప్రభావం చూపవచ్చు, అనారోగ్యానికి గురి చేయవచ్చు, కొన్ని సమయాలలో మరణమూ సంభవించవచ్చు. దీని ద్వారా భార్యాభర్తల మధ్య విభేదాలు కూడా కలగవచ్చు. ఎవరైనా చేతబడి చేసినా కూడా అల్లా అనుమతి లేనిదే స్వయంగా దీనికి ఎటువంటి ప్రభావం ఉండదు.

చేతబడి అనేది షైతాను సహకారంతో షిర్క్(బహుదైవారాధనా క్రియల) ద్వారానే జరుగుతుంది. చెడ్డ జిన్నాతులకొరకు ఎన్నో నీచమైన బలులు సమర్పించి వాటిని తమ స్వాధీనంలో చేసుకొని వాటి ద్వారా ఈ పనులు చేయిస్తారు . అందు వలననే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు చేతబడిని షిర్క్ అని పేర్కొన్నారు.

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోదించారు:

"اجتنبوا السبع الموبقات" (متفق عليه)

వినాశనానికి దారి తీసే ఏడు పనుల నుండి దూరంగా ఉండండి.

వాటిలో రెండు 1. చేతబడి 2. బహుదైవారాధన

"الإشراك بالله والسحر"

చేతబడి మరియు షిర్క్ కు అత్యంత సమీప సంబంధముంది. వాస్తవానికి ఈ చేతబడి అనేది షైతాన్ నేర్పిన పని. దీని గురించి అల్లాహ్ ఖురానులో ఇలా సెలవిస్తున్నాడు.

"وَلَكِنَّ الشَّيَاطِينَ كَفَرُوا يُعَلِّمُونَ النَّاسَ السِّحْرَ"

"మరియు షైతానులు అవిశ్వాసాన్ని ప్రేరేపించారు, జనాలకు చేతబడిని నేర్పించారు". ( 2-102)

చేతబడి చేసేవారు అగోచర విషయాలు తెలుపగలమని అంటారు. వాస్తవానికి అగోచర జ్ఞానం అనేది కేవలం అల్లా తప్ప మరెవరి వద్దా లేదు. ఇలా చెప్పడం కూడా స్పష్టమైన బహుదైవారాధనే. ఇలాంటి పనులు చేసేవారికి అంతిమ దినాన వినాశనం వారి కోసం ఎదురు చూస్తూ ఉంది.

అల్లాహ్ ఖుర్'ఆన్ లో ఇలా సెలవిస్తున్నాడు.

"وَلَقَدْ عَلِمُوا لَمَنْ اشْتَرَاهُ مَا لَهُ فِي الْآخِرَةِ مِنْ خَلَاقٍ"

పరలోకములో వారికి (చేతబడి చేసే వారికి) ఏ భాగమూ (ఏ సుఖమూ) లేదని వారికి తెలుసు (2-102).

చేతబడి అనేది ఒక అవిశ్వాస క్రియ, దీని ద్వారా మనుషుల జీవితాలలో కష్టానష్టాలను కలిగించడానికి ప్రయత్నం జరుగుతుంది. ఇస్లాం దీనిని చాలా తీవ్రంగా పరిగణిస్తుంది, చేతబడి చేసేవారిని హతమార్చాలని ఇస్లాం ఆదేశిస్తుంది, అధికార యంత్రాంగానికి ఈ శిక్ష విశించే అధికారం ఉంటుంది.

అజ్ఞానము కారణంగా కొందరు దీనిని ఒక కళగా గుర్తిస్తుంటారు, చేతబడిని ఏ విధంగానూ చేయూత నివ్వడం నిషిద్ధం.

## 2. జోతిష్యము

- వాస్తవానికి అగోచర జ్ఞానము ఒక్క అల్లాహ్ కే ఉన్నది. గాని జోతిష్యులు వారు జరగబోయే వాటి గురించి తెలుపుతామని వారు అగోచర జ్ఞానాన్ని గలిగి ఉన్నామని అంటారు. అలాగే తప్పిపోయిన వారి గురించి మరియు దొంగలింప బడిన వాటి విషయాలు కూడా తెలుపుతాము అంటారు. కొందరు నిజంగానే చేసే కొన్ని పనులు షైతాను సహాయంతో చేస్తారు, కొందరు షైతానులు ఆకాశములలోని ఆజ్ఞలను దొంగిలించి ఇలా చేస్తారు.

దీని గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

هَلْ أُنَبِّئُكُمْ عَلَى مَنْ تَنَزَّلُ الشَّيَاطِينُ. تَنَزَّلُ عَلَى كُلِّ أَفَّاكٍ أَثِيمٍ يُلْقُونَ السَّمْعَ وَأَكْثَرُهُمْ كَاذِبُونَ

షైతానులు ఎవరిపై అవతరిస్తారో తెలుపనా ?వారు అసత్యవాదులైన పాపాత్ములపైఅవతరిస్తారు, గాలి వార్తలను వారి చెవులలో ఊదుతారు; మరియు వారిలో ఎక్కువగా అబద్దీకులే.(26 - 221,223)

నిజానికి షైతానులు దైవదూతల కొన్ని మాటలను విని అబద్ధాలను కలిపి జోతిష్యులకు తెలియ జేస్తాడు . జోతిష్యులు వాటికి మరిన్ని ఆబద్ధాలు కలిపి జనాలకు తెలియ జేస్తారు.

అగోచర జ్ఞానం అనేది కేవలం సర్వస్రృష్టికర్త అయిన అల్లాకు మాత్రమే ఉన్నది, అల్లాకు తప్ప మరెవ్వరికీ అగోచర జ్ఞానం ఉండదు. ఎవరికైనా కుంచెమైనా అగోచర జ్ఞానం ఉంటుందని నమ్మినా కూడా అది కుఫ్ర్ అనగా అవిశ్వాసానికి పాల్పడినట్లే అవుతుంది.

జ్యోతిష్కులు షైతానులు కోరే వాటిని సమర్పించుకుని వారిని లోబరుచుకుంటారు, ఆ తరువాత వారి సహాయముతో అగోచర జ్ఞానము యొక్క తప్పుడు ప్రగల్భాలు పలుకుతారు.

అబూహురైరా రజి అల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు.

عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه، عَنْ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ : مَنْ أَتَى كَاهِنًا، أَوْ عَرَّافًا، فَصَدَّقَهُ بِمَا يَقُولُ، فَقَدْ كَفَرَ بِمَا أُنْزِلَ عَلَى مُحَمَّدٍ صلى الله عليه وسلم (أخرجه أحمد)

“ ఎవరైతే జోతిష్యుని వద్దకు వెళ్ళి అతను చెప్పిన దానిని నమ్ముతాడో , అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరింప బడిన దానిని నిరాకరించినట్టే. (అహ్మద్)

చేతబడి చేసేవారు మరియు జోతిష్యుల విషయంలో జనాలు అప్రమత్తంగా ఉండాలి, వీరు ప్రజల విశ్వాసాన్ని నష్టం కలిగిస్తారు, అనారోగ్యముగా ఉన్నవారికి చికిత్స చేస్తామని చెప్పి షిర్క్ పనులు చేయిస్తారు, అల్లాయేతరుల కొరకు బలి ఇప్పిస్తారు ,షిర్క్ వ్రాతలు వ్రాసి ఇళ్ళల్లో వేలాడ దీయమంటారు. మేము కానరాని వాటిని చూడగలమని, తప్పి పోయిన వాటి జాడ తెలుపగలమని అభండాలు పలుకుతారు .

అలాగే నిప్పులో కాలకుండా నడవగలమని, నమ్మసక్యము గాని పనులు చేయగలమని  మోసపూరిత మాటలు, పనులు చేస్తారు, వాస్తవానికవి షైతాను సహాయముతో చేసే కనికట్టు చేష్టలు. ఇలాంటి వాటినే మూసా అలైహిస్సలామ్ వారి సమక్షంలో ఫిరౌన్ సహచర చేతబడులు కర్రలతో, త్రాళ్లతో చేశారు.

షేఖుల్ ఇస్లాం ఇబ్నెతైమియా వారు తనకు మరియు రిఫాఇయ్యా అహమదియ బతహాఇయ ( చేతబడులు చేసేవారి) తో జరిగిన ఒక సంఘటనను ఇలా వివరించారు.  రిఫాఇయ్యా నాయకుడు మేము ఎవ్వరూ చేయలేని పనులు చేయగలము, మంటలో నడవగలము అని బిగ్గరగా జనాలలో అరుస్తూ అన్నాడు.

అప్పుడు నేను (ఇబ్నెతైమియా రహమహుముల్లాహ్) ఇలా అన్నాను: నేను మీలో ప్రతి ఒక్కడిని ఉద్దేశించి చెప్తున్నాను మీరు చేయగల ప్రతి పనిని నేనూ చేయగలను, మీరు చేసేది నిజమే అయితే ఇక్కడ మీరు ఒక షరతుకు కట్టుబడాలి. అది ఏమిటంటే ఈ పని చేయడానికి ముందు మీరందరూ తల మరియు శరీరాన్ని వేడి నీళ్ళతో బాగా శుభ్రం చేసుకొని రావాలి. ఆ తరువాత ఎవరైతే మంటలలో మండిపోటారో వారు పరాజయమైనట్లు.

ఇలా ఎందుకు కడుక్కోవాలని కొందరు నాకు అడిగారు. అలా ఎందుకంటే వారు మంటల్లోకి వెళ్ళేముందు కప్ప నూనె, నిమ్మకాయ తొక్క మరియు అతలక్ అనే రాయిని నూరి ఆ మిశ్రమాన్ని శరీరానికి పూసుకుంటారు, దీని వల్ల తాత్కాలికంగా వేడిని తట్టుకునే అవకాశం ఉంటుంది.

దాంతో జనాలు అలాగే చేయాలని కేకలు వేశారు, అప్పుడు ఆ పరిస్థితినుండి తప్పించుకోవడానికి వంకలు మొదలుపెట్టారు, రిఫాయియా నాయకుడు ఇబ్నె తైమియా వారిని వెంటనే ఇలా అన్నాడు : మేమిద్దరము మా శరీరాలకు గంధకము పూసుకొని, సాపలు చుట్టూకుందాము అని ఏదో ఇప్పుడే మొదలుపెట్టేద్దాము అన్నట్టు చెప్పాడు, నేను ఇప్పుడే సిద్ధంగా ఉన్నానని చెప్పేసరికి అతడు తన చొక్కా తీస్తున్నట్లు నటించాడు, నువ్వు వెంటనే నీ తల మరియు శరీరాన్ని కడుక్కురా అని నేను అనేసరికి సమయాన్ని వృధా చేయడానికి తనవారికి ఇలా అన్నాడు : మీ గురువు పై నిజంగానే మీకు

గౌరవం ఉంటే మీరు ఇంకా చాలా కట్టెలు తీసుకు రండి, అవన్నీ ఇక్కడ జమ చేయండి అని తెలిపాడు.

ఇక్కడ అతని ఉద్దేశం ఏమిటంటే ఈ పని చేయడానికి చాలా సమయం పడుతుంది కనుక అంతలో అక్కడున్నవారు ఎదురు చూడలేక అక్కడ నుండి వెళ్లిపోతే వాళ్ళు కూడా అక్కడ నుండి ఉడాయించాలని.

అయితే ఇలా జరగకుండా నేను ఇలా అన్నాను : సరే అదంతా అవసరం లేదు కనీసం మీ రెండు చేతులు వేడి నీళ్ళతో బాగా కడిగి రండి ఆ తరువాత ఒక చిన్న దీపం వెలిగించి మా వెళ్ళాను ఆ దీపపు మంటలో పెడదాము అన్నాను. ఎవరి చేయి అయితే కాలుద్దో అతడు ఓడిపోయినట్టే.

అప్పుడు అతడు ఏమి చేయాలో పాలుపోక అక్కడ నుండి వెంటనే వెళ్లిపోయాడు.

## التبرك بالأماكن والآثار والأشخاص أحياءً وأمواتاً

## స్థలములు, పటములు మరియు జీవించిఉన్న లేక మరణించిన మానవుల నుండి బర్కత్ (శుభము) కోరడం

సృష్టి రాశుల నుండి శుభమును పొందుట అనేది ఒక బిద్'అత్ (నూతన పోకడ). ఇది ఒక విధమైన విగ్రహారాధన లాంటిది, ఈ మార్గంలో జనాల ఆజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడానికి విపరీతంగా ప్రయత్నిస్తుంటారు.

బర్కత్ అనే పదానికి అరబీ భాషా నిఘంటువులో "పెరగడం" "వృద్ధి చెందడం" అనే అర్థం వస్తుంది. దీని నుండే 'తబర్రుక్ (సుభాన్ని ఆశించడం) అనే పదం వచ్చింది.

దేనినైనా వృద్ధి పరిచే శక్తి భూమ్యాకాశాలలో ఒక్క అల్లాకు తప్ప వేరే ఎవ్వరికి లేవు కాబట్టి తబర్రుక్ పేరున జరిగేవన్నీ అమాయక ప్రజల నుండి డబ్బును సునాయాసంగా దోసుకునే మోసం .

సహాబాలు ప్రసిధిధ చెందిన పుణ్య పురుషులు అబూబకర్ ఉమర్ మొదలగు వారి నుండి తబర్రుక్ కొరకు వారి జీవత కాలంలో గాని మరణించిన తర్వాత గాని వారిని ఆశ్రయించ లేదు అంతే గాక సహాబాలు తబర్రుక్ కొరకు హిరా గృహానికి వెళ్ళలేదు అల్లాహ్ మూసా

అలైహిస్సలాంతో మాట్లాడిన తూర్ పర్వతానికి వెళ్ళలేదు . అంతే గాక ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాహ్ చేసిన చోట గాని లేక ఆయన నడిచిన ప్రదేశాన్ని గాని ముద్దు పెట్టుకొని తబర్రుక్ కొరకు ప్రాకు లాడ లేదు . అందుచే ధర్మ కర్తలు ఈతబర్రుక్ అనే ఆచారాన్ని నిరాధారమైనవని ఋజువు పరచి మరీ ధృవీకరించారు .

బర్కత్ పొందడాన్ని తబర్రుక్ అంటారు, దైవ శ్యాసనాల(షరీయత్ ) ఆధారంగా దేనితో బర్కత్ పొందాలి, దేనితో బర్కత్ పొందవచ్చు దేనితో కూడదు అనేది మనకు అల్లా, ప్రవక్త (T) మరియు వారి అనుచరుల అమలు నుండి స్పష్టంగా తెలుస్తోంది

బర్కత్ పొందడంలో మొదటి ప్రాధాన్యత అల్లా నుండి పొందడం. అనగా స్వయంగా సర్వ సృష్టి కర్త అయిన అల్లా అనంతమైన బర్కత్ కలిగిన వాడు, అందువల్లనే చేసే ప్రతి పనిని అల్లా పేరుతో చేస్తే అందులో బర్కత్ ఉంటుంది. అల్లా యొక్క శుభ నామాలు, గుణగనాలతో కూడా బర్కత్ పొందవచ్చు

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు - వ బారిక్ లీ ఫీమా ఆతైత - అని అల్లాతో దుఆ చేసేవారు.

**وَبَارِكْ لِي فِيمَا أَعْطَيْتَ - (نسائی. أبو داود)**

ఓ అల్లా నువ్వు నాకు ఏదైతే జీవితంలో ప్రసాదించి ఉన్నావో అందులో బర్కత్ ప్రసాదించు. **(నసాయి, అబూ దావూద్)**

ప్రవక్త (స) వారి పలు దుఆ లలో మనం దీనిని చూడవచ్చు

عَنْ أُمِّ سُلَيْمٍ أَنَّهَا قَالَتْ يَا رَسُولَ اللَّهِ خَادِمُكَ أَنَسٌ ادْعُ اللَّهَ لَهُ فَقَالَ " اللَّهُمَّ أَكْثِرْ مَالَهُ وَوَلَدَهُ وَبَارِكْ لَهُ فِيمَا أَعْطَيْتَهُ " ( مسلم )

ఉమ్మె సులైమ్ (ర) వారు ఒక సారి ప్రవక్త (స) సమక్షంలో వెళ్ళి ఓ దైవ ప్రవక్తా ! మీ సేవలో ఉన్న (బాలుడు) అనస్ (ర) వారి కోసం దుఆ చేయండి అని అడిగారు. అప్పుడు ప్రవక్త (స) వారు ఇలా దుఆ చేశారు : ఓ అల్లా ఇతని ధనంలో, సంతానంలో వృద్ధిని ప్రసాదించు, అతనికి ఏదైతే ఇస్తావో అందులో బర్కత్ నోసంగు. (ముస్లిం)

ఖురాను మరియు ప్రవక్త వారి పలుకులు, క్రియల ద్వారా తెలిసేదేమిటంటే కొన్ని ప్రత్యేక సమయాలు కూడా బర్కత్ కలవి. అనగా రామదాను నెల, లైలతుల్ ఖదర్, దిల్ హిజ్జా మాసపు పది దినాలు.

ఖురాను మరియు హదీసు దృష్టిలో కొన్ని ప్రత్యేక పనులు బర్కత్ కలవి అని మనం తెలుసుకోవాలి. అనగా నమాజు చదవడం, ఉపవాసం ఉండడం, జకాత్ ఇవ్వడం, సద్కార్యాలు చేయడం అలాగే షరీయత్ ద్వారా నిరూపితమైన ఆరాధనలు.

ప్రపంచంలోని ఏ బ్రతికున్న లేదా చనిపోయిన వ్యక్తి ద్వారా బర్కత్ పొందడం అనేది లేదు అది కేవలం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మాత్రమే ప్రత్యేకమైనది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు బ్రతికున్నప్పుడు వారి అనుచరులు ప్రవక్త (స) వారి చెమట, వెంట్రుకలు, సేకరించుకునే వారు. దీని అనుమతి ప్రవక్త (స) వారు ఇచ్చారు. అనగా ప్రవక్త (స) వారు వెంట్రుకలు కత్తిరించేటప్పుడు సహాబాలు వాటిని తీసుకునే వారు అలాగే చెమట లభించినా కూడా.

కొన్ని సందర్భాలలో ప్రవక్త (స) వారి ఉమ్మి కూడా బర్కత్ కలది అనగా ఏదైనా గాయమైనప్పుడు మరియు ఇతర విషయాలలో ప్రవక్త (స) తన ఉమ్మిని దానిపై రాసే వారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు ఉపయోగించే వస్తువుల నుండి బర్కత్ పొందడం అనేది లేదు. ఇది నిషిద్ధం. కేవలం వారి శరీరానికి సంబందించిన చెమట, ఉమ్మి మరియు వెంట్రుకలు మాత్రమే.

ఈ రోజు కూడా ప్రవక్త (స) వారి వెంట్రుకలు ఉంటే బర్కత్ పొందవచ్చు కానీ అవి ఇప్పుడు మిగిలి లేవు. ప్రపంచంలో కూన్ని చోట్ల ప్రవక్త (స) వారి వెంట్రుకలు ఉనాయని చెప్పడం జరుగుతుంది కానీ అవి ప్రవక్త (స) వారివే ననే గ్యారంటీ మరియు ప్రామాణిక నిరూపణ (proof) వాటిలో ఏ ఒక్కటికీ లేదు.

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నుండి తప్ప వ్యక్తిగతంగా మరే వ్యక్తి నుండి బర్కత్ పొందడం అనేది లేదు, ఒకవేళ ఇలా ఎవరైనా చేస్తే అది షిర్క్ అనగా బహుదైవారాధన కోవకు చెందుతుంది, దాని వల్ల పాపాలే రాయబడతాయి గానీ పుణ్యాలు రావు.

అలాగే ఇస్లాంలో లేని నూతన పోకడలు, కల్పితాల(బిద్'అత్) ద్వారా బర్కత్ పొందడం అనేది చేస్తే అది దైవ ధర్మమైన ఇస్లాం కు వ్యతిరేకంగా చేయడమే అవుతుంది, వీటి ద్వారా దైవాగ్రహానికి గురి అవ్వడం తప్ప మరేమీ ఒరగదు.

ప్రవక్త (స) వారి తప్ప వ్యక్తిగతంగా ఏ వ్యక్తితోనూ బర్కత్ పొందడం అనేది ఏ మాత్రం లేదు, అనగా ధర్మ పండితుల(ఉలమాల) నుండి, పుణ్యపురుషుల నుండి, ప్రవక్తల సమాధుల నుండి వగైరా. ప్రవక్త ముహమ్మద్ (స) వారి సమాధి నుండి బర్కత్ పొందడం అనేది ఇస్లాం ధర్మంలో ఎక్కాడా లేదు.

అలాగే మేరాజ్ యొక్క రాత్రి మరియు ప్రవక్త (స) వారి జన్మ దినం లేదా సమయం వగైరా నుండి బర్కత్ పొందడం అనేది అసలు లేదు. ఇలా ఎవరైనా చేస్తే దైవ ధర్మమైన ఇస్లాంలో తమకు తోచిన విధంగా నూతన పోకడలను, కొత్త విధానాలను కల్పించడం అవుతుంది. వీటికి ఇస్లాంలో ఎటువంటి స్థానం లేదు.

# الحكم بغير ما أنزل الله (1)

## అల్లాహ్ యొక్క షరీఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట

అల్లాహ్ ను విశ్వసించుట అంటే ఆయనను ఆరాధించుటయే గాక ఆయన అవతరించిన ధర్మ చట్టాన్ని స్వీకరించి దానికి కట్టుబడి ఉండడం. మరియు ఏ చిన్న పెద్ద విషయంలోనైనా సరే అల్లాహ్ యొక్క ఆజ్ఞలకు మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ కు మాత్రమే కట్టు బడి ఉండాలి. సకల లోకాల ప్రభువు అల్లాహ్ యే గాబట్టి ఆయన తీర్పే అంతిమ తీర్పు అయి ఉండాలి , అందుచే న్యాయాధిపతు లందరూ తప్పక తమ తీర్పులను అల్లాహ్ యొక్క ఆజ్ఞల మేరకే మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ మేరకు మాత్రమే తీర్పును ఇవ్వవలెను . తన దివ్య గ్రంధంలో అల్లా ఇలా సెలవిచ్చాడు.

“إِنَّ اللهَ يَأْمُرُكُمْ أَنْ تُؤَدُّوا الأَمَانَاتِ إِلَى أَهْلِهَا وَإِذَا حَكَمْتُمْ بَيْنَ النَّاسِ أَنْ تَحْكُمُوا بِالْعَدْلِ. (4-58)

అల్లాహ్ మిమ్ములను ఈ విధముగా ఆజ్ఞాపిస్తున్నాడు, ఎవరి అమానతులు వారికి సంపూర్తిగా వాపసు చేయండి మరియు ప్రజలలో

న్యాయంగా తీర్పు చేయండి (4-58)}. మరియు అల్లాహ్ ఈ విధముగా ఆజ్ఞాపిస్తున్నాడు

“ يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَأُوْلِي الأَمْرِ مِنْكُمْ فَإِنْ تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللَّهِ وَالرَّسُولِ إِنْ كُنتُمْ تُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الآخِرِ ذَلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلا” **4-59**

ఓ విశ్వసించిన ప్రజలారా అల్లాహ్ కు విధేయులు కండి మరియు ప్రవక్తకు విధేయులు కండి మరియు మీలోని పాలకులకు విధేయులు కండి మరి ఏ విషయంలో అయినా విభేదము కలిగిన ఎడల అల్లాహ్ వైపుకు మరలండి మరియు ప్రవక్త వైపుకు మరలండి ( ఖుర్ ఆన్ మరియు హదీస్ వైపుకు మరలండి ) వాస్తవానికి మీరు అల్లాహ్ పై ప్రళయదినం పై విశ్వసించిన వారైతే ఇది మీకు ఎంతో ఉత్తమమైనది మరియు మంచి ప్రతి ఫలము నొసంగునది *(4-59)*. ఎవరైతే తమ విభేదాలను అల్లాహ్ ఆజ్ఞలమేరకు పరిశీలంచు కొనరో వారిలో విశ్వాసము మిగిలి ఉండదు. అల్లాహ్ ఈవిధముగా సంబోధించెను

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يَزْعُمُونَ أَنَّهُمْ آمَنُوا بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِنْ قَبْلِكَ يُرِيدُونَ أَنْ يَتَحَاكَمُوا إِلَى الطَّاغُوتِ وَقَدْ أُمِرُوا أَنْ يَكْفُرُوا بِهِ وَيُرِيدُ الشَّيْطَانُ أَنْ يُضِلَّهُمْ ضَلالا بَعِيدًا **4-60**

ఓ ప్రవక్తా -మీరు వారిని చూడలేదా ? మీ పై మరియు మీకు పూర్వము అవతరింప బడిన వాటిని విశ్వసించాము అని పలుకుతూ తమ విభేదాలను అల్లాయేతరుల వద్ద పరిశీలించుకో దలుస్తున్నారు . వాస్తవానికి వారిని షైతానును నిరాకరించమని ఆజ్ఞాపించబడినది . షైతాను వారిని మార్గ భ్రష్టులు గా చేసి సన్మార్గమునుండి దూరపరచ దలచాడు .*(4-60)*

فَلا وَرَبِّكَ لا يُؤْمِنُونَ حَتَّى يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا 4-65

నీ ప్రభువు సాక్షిగా ప్రతి విభేదంలోనూ నీ (ప్రవక్త) తీర్పును శిరసావహించనంత వరకూ వీరు విశ్వాసులు కాజాలరు మరియు నీ తీర్పును మనస్సులో ఏ బాధ గాని సంకోచము గాని లేకుండా సంతోషంగా స్వీకరించాలి *(4-65 ).*

ఈ వాక్యం లో అల్లాహ్ ప్రమాణము చేసి ప్రవక్త తీర్పును సంతోషంగా శిరసావహించని వారిని అవిశ్వాసులని ప్రకటించాడు . అంతేగాక పరిపాలకులలో ఎవరైనా అల్లాహ్ అవతరింప జేసిన షరిఅత్ ప్రకారం తీర్పును ఇవ్వని వారిని అవిశ్వాసి (కాఫిర్), జాలిం మరియు ఫాసిఖ్(అపమార్గులు) అని పేర్కొన్నాడు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

"وَمَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنزَلَ اللَّهُ فَأُوْلَئِكَ هُمْ الْكَافِرُونَ"

మరి ఎవరైతే అల్లాహ్ అవతరించిన షరియత్ ప్రకారం తీర్పుచేయరో వారు నిశ్చయంగా అవిశ్వాసులు *(5-44).*

"وَمَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنزَلَ اللَّهُ فَأُوْلَئِكَ هُمْ الظَّالِمُونَ"

''మరి ఎవరైతే అల్లాహ్ అవతరించిన షరిఅత్ ప్రకారం తీర్పుచేయరో వారు నిశ్చయంగా దౌర్జన్య పరులు *(5-45 )*''

"وَمَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنزَلَ اللَّهُ فَأُوْلَئِكَ هُمْ الْفَاسِقُونَ"

''మరి ఎవరైతే అల్లాహ్ అవతరించిన షరిఅత్ ప్రకారం తీర్పుచేయరో వారు నిశ్చయంగా దుర్మార్గులు *(5-47)*''

అల్లాహ్ అవతరించిన షరియత్ (ఆజ్ఞల) ప్రాతిపదికగానే ఏ విభేదానికైనా తీర్పు జరగాలి , ధర్మ వేత్తల మధ్య ఏ విషయంలో అయినా విభేదము ఏర్పడితే (ఏ ధర్మ వేత్త వైపుకు గాని ఏ ఇమాము వైపుకు గాని వంగక ) అల్లాహ్ యొక్క ఆజ్ఞల మేరకు మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహీ హదీసు ఆధారముగా మాత్రమే ఆ విభేదమును పరిష్కరించి అనుసరించాలి. ఈ విధమైన తీర్పు ఒక్క పెళ్ళిళ్ళ విషయంలోనే గాక ప్రతి సమస్యకూ జరగాలి . ఇస్లాం యొక్క పరిపూర్ణం అమలు జరగాలి .

"يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا ادْخُلُوا فِي السِّلْمِ كَافَّةً"

ఓ విశ్వసించిన ప్రజలారా ఇస్లాంలో పరిపూర్ణంగా చేరండి (2-208)

మరియు ఇలా సెలవిచ్చాడు.

"أَفَتُؤْمِنُونَ بِبَعْضِ الْكِتَابِ وَتَكْفُرُونَ بِبَعْضٍ"

ఏమిటి కొన్ని సూచనలను విశ్వసించి మరి కొన్ని సూచనలను నిరాకరిస్తారా? *(2-85).*

# الحكم بغير ما أنزل الله (2)

## అల్లాహ్ యొక్క షరిఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట

ఇదే విధముగా తర్కము(logic)లో ఇమాములను అనుసరించు వారు తమ ఇమాముల విధానములను ఖుర్'ఆన్ మరియు హదీసులతో పోల్చి చూడవలెను మరియు ఖుర్ ఆన్ మరియు హదీసులకనుగుణముగా ఉన్నవాటి పై అమలు చేయవలెను మరియు ఖుర్ ఆన్ మరియు హదీసుల కు భిన్నముగా ఉన్నవాటిని విడిచి ఖుర్ ఆన్ మరియు సహీ హదీసుల పై అమలు చేస్తూ జీవించ వలెను. ప్రత్యేకించి అకీదాకు సంబందించిన విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఇమాములు కూడా సహీ హదీసు లభించి నపుడు తమ విధానాన్ని సహీ హదీసు కనుగుణంగా మరల్చుకునే వారు. మన మనోకాంక్షలు దైవాదేశాలనికి లోబడి ఉండాలి కానీ మన మనోకాంక్షలకు అనుగుణంగా దైవాదేశాలను మార్చకూడదు.

ఒక వేళ ఎవరైనా ఖుర్ ఆన్ మరియు సహీ హదీసులను అనుసరించక తమ విధానానికే కట్టుబడి ఉన్నయెడల వారి గురించి అల్లాహ్ ఇలా ఆదేశించెను.

"اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِنْ دُونِ اللَّهِ وَالْمَسِيحَ ابْنَ مَرْيَمَ"

**వారు అల్లాహ్ ను విడిచి తమ మతగురువులను మరియు సన్యాసులను మరియు మర్యమ్మ కుమారుడు మసీహ్ అలైహిస్సలాంను తమ ప్రభువులుగా చేసుకున్నారు (9-31)**

ఈ సూచన ఒక్క క్రైస్తవుల కొరకు మాత్రమే అవతరింప బడలేదు . ఇది ఎవరైతా తమ జీవన విధానాన్ని అల్లాహ్ ఆజ్ఞల మేరకు కాకుండా జీవిస్తారో మరియు అల్లాహ్ ఆజ్ఞల మేరకు కాకుండా తీర్పునిస్తారో అటువంటి వారు తమను తాము విశ్వాసులను కున్నప్పటికీ (భ్రమలో ఉన్నప్పటికీ) వారు అవిశ్వాసులగుదురు. అల్లాహ్ వారి విశ్వాసమును ఈ విధముగా నిరాకరించెను

''يزعمـون'' - భావం - ''భ్రమలో ఉండుట '', మరియు వారి అవిశ్వాసమును ఇలా ధృవీకరించెను

"وَقَدْ أُمِرُوا أَنْ يكفروا به"

వాస్తవానికి వారిని ( షైతాను విధానములను) నిరాకరించమని ఆజ్ఞాపించ బడినది (4-60)

అల్లాహ్ ఏతరులను ఆరాధించుట మరియు అల్లాహ్ ఏతరుల ఆజ్ఞలనుగుణంగా జీవించుట యే వాస్తవానికి అసలైన అవిశ్వాసము. అంటే అల్లాహ్ ఆజ్ఞలకనుగుణంగా జీవించుట యే అసలైన విశ్వాసము తౌహీద్ లోపించిన యెడల తమ పుణ్యకార్యములు వ్యర్థమగును. అల్లాహ్ ఇలా పేర్కొనెను .

"فَمَنْ يَكْفُرْ بِالطَّاغُوتِ وَيُؤْمِنْ بِاللَّهِ فَقَدْ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَى"

ఎవరైతే తాగూత్ ని నిరాకరించి అల్లాహ్ ను విశ్వసిస్తారో వాస్తవానికి వారు బలమైన సహారాన్ని పొందారు (2-256)

వాస్తవానికి తాగూత్ తీర్పును అనుసరించుటయే తాగూత్ ను విశ్వసించినట్లు. (ఫతహుల్ మజీద్ 467)

అల్లాహ్ యొక్క షరిఅత్ కనుగుణంగా తీర్పు ఇవ్వకపోవుట అవిశ్వాసము గా పరిగణింప బడినపుడు . అల్లాహ్ యొక్క షరిఅత్ ను అమలు పరుచుట విశ్వాసము , ఆరాధన అగును . అందుచే ప్రతి ముస్లిం షరిఅత్ కు విధేయుడై జీవించ వలెను మరియు షరిఅత్ పై అమలు చేయవలెను . ఎప్పటికీ అధికస్తుల వైపు తీర్పు ఇవ్వరాదు .

ప్రతి విషయంలోనూ షరిఅత్ కు కట్టు బడి తీర్పు ఇవ్వవలెను . తమ వైపు వచ్చే తీర్పులను షరిఅత్ ప్రకారం మరియు తమకు వ్యతిరేకంగా వచ్చే తీర్పుల విషయంలో షరిఅత్ ను ఖాతరు చేయక పోవుట నిషిద్ధించ బడినది

وَإِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ إِذَا فَرِيقٌ مِنْهُمْ مُعْرِضُونَ وَإِنْ يَكُنْ لَهُمُ الْحَقُّ يَأْتُوا إِلَيْهِ مُذْعِنِينَ

వారిని తమ విభేదాలను అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆజ్ఞల మేరకు పరిశీలించు కొనుటకు పిలవ బడినపుడు వారిలో కొందరు నిరాకరిస్తారు కాని వారి పక్షంలో తీర్పు జరిగితే విధేయులై వస్తారు (24-48,49).

# الحكم بغير ما أنزل الله (3)

## అల్లాహ్ యొక్క షరిఅత్ కు భిన్నముగా తీర్పు నిచ్చుట

తన దివ్యగ్రంధములో అల్లా ఇలా సెలవిస్తున్నాడు :

"وَمَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنزَلَ اللَّهُ فَأُوْلَئِكَ هُمْ الْكَافِرُونَ"

ఎవరైతే అల్లాహ్ అవతరింప జేసిన ఆజ్ఞలమేరకు తీర్పు చేయరో వారు నిస్సంకోచంగా నిశ్చితమైన అవిశ్వాసులు (5-44).

అల్లాహ్ తాను అవతరించని వాటి నుండి తీర్పు ఇవ్వడాన్ని విశ్వాసం అన్నాడు. అటువంటి వారు ఇస్లాం పరిధి నుండి బహిష్కరించ బడతారా లేదా అనేది అతని స్థితి పై ఆధారపడి ఉంటుంది.

అల్లా ఆజ్ఞలకు అనుగుణంగా తీర్పు ఇవ్వాల్సిన అవసరం లేదు, ధర్మంలో మనకు ఇష్టమొచ్చినట్లు తీర్పు ఇవ్వవచ్చు, ఇప్పటి చట్టం అల్లా ఆజ్ఞలకన్నా ఉత్తమమైనదని అనడం, పాలకులను సంతోషపరచడానికి అల్లా ఆజ్ఞలకు అనుగుణంగా తీర్పు ఇవ్వక పోవడం, ఇలాంటివి చేసిన వాడు అవిశ్వాసి అవుతాడు, ఇస్లాం పరిధి నుండి బయటకు వచ్చినవాడవుతాడు.

కాని ఎవరైనా అల్లాహ్ ఆజ్ఞలకనుగుణంగా తీర్పు ఇవ్వడం తప్పని సరి అని నమ్మి అతనిని శిక్షనుండి కాపాడుటకు న్యాయమైన

తీర్పు చేయని యెడల అతడు చిన్నపాటి అవిశ్వాసానికి గురి అయినట్లు . కాని అతనికి తెలియక న్యాయమైన తీర్పు చేయని యెడల అతడు క్షమింప బడవచ్చు.

ఇది సొంత కలహాలు, పరిపాలనా వ్యవహారాలు అన్నింటికీ వర్తిస్తుంది.

ఇమాం ఇబ్నె తైమియా ఇలా విశదీకరించారు. " ఒక న్యాయాధికారి వాస్తవాన్ని తెలుసుకొని కూడా అతను అజ్ఞానంతో తప్పుడు తీర్పు ఇస్తే అతను నరకానికి అర్హుడనయినట్లే. ఒక న్యాయాధికారి జ్ఞానం లేనప్పటికీ వాస్తవాన్ని తెలుసుకొని కూడా తప్పుడు తీర్పు ఇచ్చిన యెడల అతడు నరక వాసి అవుతాడు.

ఎవరైనా ఇస్లాంకు సంబంధించిన విషయాలలో వాస్తవాన్ని అవాస్తవంగా అవాస్తవాన్ని వాస్తవంగా మరియు బిద్అత్ ను సున్నతుగా మరియు సున్నత్'ను బిద్అత్'గా మరియు అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయమన్నవాటిని నివారించి మరియు అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నివారించిన వాటిని చేయమని ప్రోత్సహించే వారి విషయం సర్వసృష్టికర్త, సకలరాశి ప్రభువు, సకలరాశి ఆరాధ్యదైవం, ప్రళయదినపు ఏకైక ప్రభువు, ఇహపరలోకములలో స్తోత్రించదగిన అల్లాకే చెందుతుంది. అనగా ఆయనే వాళ్ళను చూసుకుంటాడు.

"لَهُ الْحُكْمُ وَإِلَيْهِ تُرْجَعُونَ"

ఆయనకొరకే సకల విధేయతలు మరియు మీరందరూ ఆయన వద్దకే మరలింప బడుదురు( 28- 88).

هُوَ الَّذِي أَرْسَلَ رَسُولَهُ بِالْهُدَى وَدِينِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّينِ كُلِّهِ وَكَفَى بِاللَّهِ شَهِيدًا 48-28

ఆయనే తన ప్రవక్తను ఋజు మార్గము చూపి స్వఛ్ఛమైన ధర్మమునిచ్చి అస్వఛ్ఛమైన ధర్మములపై ఉన్నత పరచుటకొరకు పంపెను , అల్లాహ్ సాక్షము సరిపడ గలదు

*(48 -28 ).*

ఇమాం ఇబ్నె తైమియా ఇలా సెలవిచ్చారు " ఎవరైనా అల్లాహ్ అవతరింపజేసిన దాని కనుగుణంగా మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు ప్రకారం తీర్పు నివ్వనవసరం లేదు అనుకున్న యెడల అతను అవిశ్వాసి మరియు ఎవరైనా అల్లాహ్ యొక్క షరిఅత్ ఖాతరు చేయక తన ఇష్టాను సారం ప్రజలలో తీర్పు చేసి అదియే సరియైన విధానము అని తలచిన యెడల అతను అవిశ్వాసి.

ప్రతి సమాజం న్యాయమైన తీర్పు నే కోరుకుంటుంది . కాని కొన్ని విషయాలలో వారి పెద్దలు దేనినైతే వారి ఆలోచన ప్రకారం న్యాయం అని నిర్ణయిస్తారో అదే న్యాయంగా నిర్ణయించ బడుతుంది . అల్లాహ్ అవతరింపజేసిన దాని కనుగుణంగా మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు ప్రకారం తీర్పుచేయక తమను

తాము ముస్లింలనుకునే వారు కూడా తమ పాత ఆచారాల ప్రకారం దేనినైతే న్యాయం అని నిర్ణయిస్తారో అదే న్యాయంగా పరిగణించ బడుతుంది. ఆ విషయాలలో అల్లాహ్ తన ఆజ్ఞలను అవతరింప జేయనే లేదన్నట్లు ప్రవర్తిస్తారు ఇది కూడా అవిశ్వాసానికి దారి తీస్తుంది

చాలామంది ఇస్లాం స్వీకరించి కూడా తమ పాత పద్ధతులనుసరించే తమ ఇష్టాను సారం తీర్పు ఇస్తుంటారు , వారు ఈవిషయాన్ని బాగా తెలుసుకోవలెను ప్రతి విషయంలో తీర్పు అల్లాహ్ అవతరించిన ఆజ్ఞల మేరకే జరగాలి . గాని తమ ఇష్టానుసారం తీర్పు ఇవ్వుటను సమంజసమనుకుంటే వారు అవిశ్వాసులు. ఏదో ఒక సారి తెలియక పొరపాటు జరిగితే వేరే విషయం. కాని ఎవరి చట్టమైతే అల్లాహ్ ఆజ్ఞలమేరకు ఉండదో నిశ్చయంగా వారు సొంతం ఇస్లాం పరిధి నుండి దూరమైనట్లే. ఎందుకంటే అందరి కంటే ఉత్తమమైన తీర్పు అల్లాహ్ తీర్పు, దీనిని విశ్వసించని వారు అవిశ్వాసులు .

# الولاء والبراء

## స్నేహము, బంధాలు - తెగతెంపులు

**అల్ వలా** : హృదయ పూర్వకంగా ప్రేమ , వాత్సల్యం మరియు గౌరవం కలిగి యుండుట

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

**اللَّهُ وَلِيُّ الَّذِينَ آمَنُوا يُخْرِجُهُمْ مِنْ الظُّلُمَاتِ إِلَى النُّورِ وَالَّذِينَ كَفَرُوا أَوْلِيَاؤُهُمْ الطَّاغُوتُ يُخْرِجُونَهُمْ مِنْ النُّورِ إِلَى الظُّلُمَاتِ أُوْلَئِكَ أَصْحَابُ النَّارِ هُمْ فِيهَا خَالِدُونَ**
**2-257 -**

స్వయంగా అల్లాహ్ యే విశ్వాసుల సహాయకుడు ఆయన వారిని అంధకారం నుండి బయటకు తీసి మరీ వెలుగును ప్రసాదిస్తాడు మరియు అవిశ్వాసుల సహాయకుడు షైతాన్ వారిని వెలుగు నుండి తీసి అంధకారం లోకిగొని పోతాడు , వీరు నరకవాసులు, దాని నుండి ఎప్పటికీ బయట పడలేరు} అవిశ్వాసులతో హృదయ పూర్వకంగా ప్రేమ , వాత్సల్యం మరియు గౌరవం కలిగి యుండుట .(2-257)

**అల్ బరా** : ధర్మ సందేశాన్ని ఎలా అందించాలో అలా పూర్తిగా అందించిన తరువాత కూడా దానిని తిరస్కరించేవారు, దూరంగా ఉండేవారి నుండి మనం కూడా దూరంగా ఉండుట మరియు తెగతెంపులు చేసుకొనుట.

షేఖ్ అల్ ఇస్లాం ఇబ్నె తైమియా వారు ఇలా తెలిపారు. ఎవరితో స్నేహమైనా లేక శతృత్వమైనా విశ్వాసులు అల్లాహ్ ప్రసన్నత కొరకే చేయవలెను.

అల్లాహ్ తన గ్రంధములో ఇలా ఉద్బోధించెను . (49-9)

وَإِنْ طَائِفَتَانِ مِنْ الْمُؤْمِنِينَ اقْتَتَلُوا فَأَصْلِحُوا بَيْنَهُمَا

విశ్వాసులలో ఎవరైనా కలహించుకున్న యెడల వారిలోని మనస్పర్ధలు దూరం చేసి వారిని కలపండి (49-9)

ఈ వాక్యములో అల్లాహ్ విశ్వాసులలో ఎవరైనా పోట్లాడుకున్న ఎడల వారిని సోదరులుగా కలిసిపోమని ఉపదేశించాడు . మరియు వారిలో ఎవరైనా అధిపత్యము చేసినా కూడా వారి మనస్పర్ధలు దూరం చేసి వారిని కలపండి అన్నాడు. అంటే ముస్లింలు ఎట్టి పరిస్తితిలోనూ ఎడబాడుగ ఉండక కలిసి ఉండవలెను. అవిశ్వాసులు ఎంత ఆప్తులైనప్పటికీ వారితో అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహించనందుకు గాను వారితో ఎడబాడు తప్పనిసరి. విశ్వాసులకు అల్లాహ్ వద్ద మర్యాదలు కలవు మరియు అవిశ్వాసులకు వ్యధ భరితమైన శిక్షకలదు.

ఒక మానవునిలో మంచి మరి చెడులు రండూ ఉన్నపుడు అతనిలో ఉన్న మంచికి గౌరవించాలి మరియు చెడుకు అసహ్యించుకోవలెను మరియు అతని చెడును అతనికి తెలుపవలెను ఆ చెడు కారణంగా నేను నీతో దూరమౌతున్నట్లు అతనికి తెలుపవలెను .

అతని మంచికి పరిహారం ఉంటుంది మరియు చెడుకు శిక్ష ఉంటుంది. అందుకే ఒక ముస్లిం దొంగతనము చేస్తే అతని చేయి నరకాలి మరియు అతనికి జీవన భృతి కూడా కల్పించాలి.

ఎంతటి సమీప భంధువులైనా సరే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో శత్రుత్వం కలిగి ఉంటే వారితో మనం దూరంగా వుండాలి.

అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు.

**لا تَجِدُ قَوْمًا يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ يُوَادُّونَ مَنْ حَادَّ اللَّهَ وَرَسُولَهُ وَلَوْ كَانُوا آبَاءَهُمْ أَوْ أَبْنَاءَهُمْ أَوْ إِخْوَانَهُمْ أَوْ عَشِيرَتَهُمْ 58-22**

అల్లాహ్ పై విశ్వసించిన వారు మరియు ప్రళయదినంపై విశ్వసించిన వారు ఎట్టి పరిస్థితిలోనూ అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో విరోధము కలిగి ఉన్నవారితో ప్రేమకలిగి ఉండరు , వారు వారి ద్రు లైనప్పటికీ లేక కొడుకులైనప్పటికీ లేక సోదరులైనప్పటకీ లేక వారి సమీప బంధువులైనప్పటికీ.

*(58-22)*

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

**“وَالْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَاتُ بَعْضُهُمْ أَوْلِيَاءُ بَعْضٍ”**

విశ్వసించిన పురుషులు మరియు విశ్వసించిన స్త్రీలు ఒకరి కొకరు సహాయకులు (9-71).

## الفرق بين الموالات والمعاملة الحسنة

## హృదయ పూర్వకంగా ప్రేమించుట , మర్యాదగా ప్రవర్తించుట, సహాయము చేయుట లోని వ్యత్యాసము:

అల్ వలా పేరు మరియు సత్ ప్రవర్తన పేరు అని గ్రహించాలి అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను

**لا يَنْهَاكُمْ اللَّهُ عَنْ الَّذِينَ لَمْ يُقَاتِلُوكُمْ فِي الدِّينِ وَلَمْ يُخْرِجُوكُمْ مِنْ دِيَارِكُمْ أَنْ تَبَرُّوهُمْ وَتُقْسِطُوا إِلَيْهِمْ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ 60-8**

ఎవరైతే మీతో ధర్మానికి వ్యతిరేకంగా యుద్దానికి పూనుకోలేదో మరియు మీ ఇళ్ళనుండి మిమ్ములను తరిమి వేయలేదో అటువంటి వారితో సత్ ప్రవర్తన చేయుటను మరియు వారికి న్యాయం చేకూర్చుటను నివారించలేదు. వాస్తవానికి అల్లాహ్ న్యాయం చేయు వారిని ప్రేమిస్తాడు (60-8)

దీనిద్వారా (అల్ వలా) హృదయ పూర్వకంగా ప్రేమించుట, మద్దతు చేయుట మరియు మర్యాదగా ప్రవర్తించుట, సహాయము చేయుట లోని భేదము స్పష్టమగుచున్నది.

ధార్మికంగా పోరాడని వారితో ప్రాపంచిక విషయాలలో మంచి ప్రవర్తన, సహాయ సహకారాలు కలిగి ఉండవచ్చు. కానీ ధార్మిక విషయాలలో తోడ్పాటు, స్నేహం ఉండకూడదు. ఉదాహరణకు : తల్లిదండ్రులు ఇతర బంధువులు ఒక వేళ ఇస్లాంను ఇష్టపడకపోతే, స్వీకరించక పోతే లేదా మరో రకమైన బహుదైవారాధనలో ఉంటే వాటిరో ప్రాపంచికంగా అన్ని

విధాలుగా బాగుండాలి, సద్'ప్రవర్తన కలిగి ఉండాలి, సహాయ సహకారాలు కలిగి ఉండాలి. కానీ ఒక వేల వారు విగ్రహ పూజకోసం లేదా సమాధి ఆరాధన కోసం లాంటి బహు దైవారాధనా విషయాలలో పిలిస్తే సున్నితంగా తిరస్కరించాలి. ధర్మం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదు.

**అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :**

**وَوَصَّيْنَا الإنسَانَ بِوَالِدَيْهِ حَمَلَتْهُ أُمُّهُ وَهْنًا عَلَى وَهْنٍ وَفِصَالُهُ فِي عَامَيْنِ أَنْ اشْكُرْ لِي وَلِوَالِدَيْكَ إِلَيَّ الْمَصِيرُ. وَإِنْ جَاهَدَاكَ عَلى أَنْ تُشْرِكَ بِي مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ فَلا تُطِعْهُمَا وَصَاحِبْهُمَا فِي الدُّنْيَا مَعْرُوفًا وَاتَّبِعْ سَبِيلَ مَنْ أَنَابَ إِلَيَّ ثُمَّ إِلَيَّ مَرْجِعُكُمْ فَأُنَبِّئُكُمْ بِمَا كُنتُمْ تَعْمَلُونَ**

{ మేము మానవులకు వారి తల్లిదండ్రుల పట్ల విధేయతతో, దయతో మరియు ప్రేమతో మసలు కోవాలని ఆజ్ఞాపించాము ,అతని తల్లి అతనిని తన కడుపులో బాధలపై బాధలు భరించింది మియు రెండు సంవత్సరములు పాలు త్రాగించింది అందుచే నీవు నాకు మరియు నీ తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతతో మసలుకో నిశ్చయముగా మీరంతా నావద్దకే మరలి రావలసి ఉంది . ఒక వేళ వారు నిన్ను , నాకు భాగస్వాములు కల్పించమంటే నీకు తెలియని విషయంలో వారి ఆజ్ఞను శిరసా వహించకు గాని ఇహ లోకంలో వారితో ప్రేమతో మసలు కో మరియు నా మార్గమున నడిచే వారిని మాత్రమే అనుసరించాలి, మీరంతా నావద్దకే మరలి రావలసి ఉంది. నిజానికి మీ కార్యములను మీకు తెలియ జేయుదును.(31-14,15).

అల్లాహ్ ఇలా తెలిపెను:

**وَاعْبُدُوا اللَّهَ وَلا تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَبِذِي الْقُرْبَى وَالْيَتَامَى وَالْمَسَاكِينِ وَالْجَارِ ذِي الْقُرْبَى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْبِ وَابْنِ السَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَانُكُمْ إِنَّ اللَّهَ لا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالا فَخُورًا - 4-36**

{మరియు అల్లాహ్ నే ఆరాధించండి ఆయనకు భగస్వాములు కల్పించకండి తల్లి దండ్రుల ఎడల ఉత్తమరీతిలో మరియు కరుణతో వ్యవహరించండి మరియు మీ బంధువులతో , అనాధలతో , బీదవారితో , చుట్టు పక్కల వారితో , స్నేహితులతో, బాటసారులతో మరియు బానిసలతో ఉత్తమరీతిలో మరియు కరుణతో వ్యవహరించండి ,

నిశ్చయముగా అల్లాహ్ అహంకారులను మరియు గర్వంతో విర్ర వీగే వారిని ఇష్ట పడడు (అసహ్యించు కుంటాడు) (4-36)}.

## من مضاهر موالا ة الكفار

## అవిశ్వాసులను ప్రేమించుట మరియు వారిని అనుసరించుట

1- వస్త్ర ధారణలో, అలవాట్లలో అవిశ్వాసులను అనుసరించడం

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోదించారు "من تشبه بقوم فهو منهم" - భావం – " ఎవరైతే అవిశ్వాసులను అనుసరిస్తారో వారు వారిలో వారిగానే పరిగణంప బడుదురు".

**2- సఫలీకృత ధర్మమైన తమ ఇస్లాం ధర్మమును కాపాడు కొనుటకు అవిస్వాసుల దేశాల నుండి విశ్వాసుల దేశాలకు వలస వెళ్ళడం గురించి :**

**అల్లాహ్ ఇలా తెలిపెను**

**إِنَّ الَّذِينَ تَوَفَّاهُمُ الْمَلائِكَةُ ظَالِمِي أَنفُسِهِمْ قَالُوا فِيمَ كُنتُمْ قَالُوا كُنَّا مُسْتَضْعَفِينَ فِي الأَرْضِ قَالُوا أَلَمْ تَكُنْ أَرْضُ اللَّهِ وَاسِعَةً فَتُهَاجِرُوا فِيهَا فَأُوْلَئِكَ مَأْوَاهُمْ جَهَنَّمُ وَسَاءَتْ مَصِيرًا. إِلا الْمُسْتَضْعَفِينَ مِنْ الرِّجَالِ وَالنِّسَاءِ وَالْوِلْدَانِ لا يَسْتَطِيعُونَ حِيلَةً وَلا يَهْتَدُونَ سَبِيلا. فَأُوْلَئِكَ عَسَى اللَّهُ أَنْ يَعْفُوَ عَنْهُمْ وَكَانَ اللَّهُ عَفُوًّا غَفُورًا**

**(4 -97,98 )**

దైవదూతలు దుర్మార్గుల ప్రాణములు తీయునపుడు మీరు ఏ స్థితిలో నివసించే వారు అని ప్రశ్నించినపుడు వారు - మేము భూమిపై బలహీన శ్థితిలో జీవించెడి వారము - అని జవాబిచ్చెదరు .

దానికి దైవదూతలు - అల్లాహ్ యొక్క భూమి దుర్మార్గమునుండి దూరముగా వలస వోవుటకు విశాలముగా లేకుండెనా - అని ప్రశ్నించెదరు. వాస్తవానికి వారే నరక వాసులు అది అందులో ప్రవేశించే వారికి అతి బాధాకరమైన ప్రదేశము, గాని శక్తి శామర్ధాలు లేని పురుషులను , స్త్రీలను , పిల్లలను అల్లాహ్ క్షమించును , నిశ్చయంగా అల్లాహ్ దయాశీలుడు మరియు క్షమించు వాడు. *(4-97నుండి 99).* అందుచే (శక్తి శామర్ధాలు లేని పురుషులను , స్త్రీలను , పిల్లలను మరియు అచట ఉండి ఇస్లాం ధర్మము పై నడిచి ఇస్లాం ధర్మమును ప్రచారము చేసేవారిని తప్ప) ఇస్లాం ధర్మమును

కాపాడు కొనుటకు అవిస్వాసుల దేశాల నుండి విశ్వాసుల దేశాలకు వలస పోకుండా ఉన్న వారిని అల్లాహ్ క్షమించడు .

3- అవిస్వాసుల దేశాల ను అ కారణముగా ( వైద్యము కొరకు , వ్యాపారము కొరకు మరియు సఫలీకృత దైవ ధర్మమైన తమ ఇస్లాం ధర్మమును ప్రచారము చేయుట కొరకు తప్ప) ప్రయాణము చేయరాదు

4- ముస్లింలకు వ్యతిరేకంగా అవిస్వాసులకు సహాయము చేయరాదు వారిని పొగడుట చేయరాదు వారి పాప కార్యములలో వారికి తోడై ఉండరాదు

5- అవిస్వాసులను నమ్ముట, వారిని సహాయము కోరుట , వారిని ముస్లింల గోప్యములను తెలుసు కోగల ప్రదేశములలో నియమించుట చేయరాదు. అల్లాహ్ ఇలా తెలిపెను,

**يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا لا تَتَّخِذُوا بِطَانَةً مِنْ دُونِكُمْ لا يَأْلُونَكُمْ خَبَالا وَدُّوا مَا عَنِتُّمْ قَدْ بَدَتْ الْبَغْضَاءُ مِنْ أَفْوَاهِهِمْ وَمَا تُخْفِي صُدُورُهُمْ أَكْبَرُ قَدْ بَيَّنَّا لَكُمْ الْآيَاتِ إِنْ كُنْتُمْ تَعْقِلُونَ. هَاأَنْتُمْ أُوْلاءِ تُحِبُّونَهُمْ وَلا يُحِبُّونَكُمْ وَتُؤْمِنُونَ بِالْكِتَابِ كُلِّهِ وَإِذَا لَقُوكُمْ قَالُوا آمَنَّا وَإِذَا خَلَوْا عَضُّوا عَلَيْكُمْ الأَنَامِلَ مِنْ الْغَيْظِ قُلْ مُوتُوا بِغَيْظِكُمْ إِنَّ اللَّهَ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ. إِنْ تَمْسَسْكُمْ حَسَنَةٌ تَسُؤْهُمْ وَإِنْ تُصِبْكُمْ سَيِّئَةٌ يَفْرَحُوا بِهَا -(3-118,120)**

ఓ విశ్వసించిన ప్రజలారా మీరు విశ్వాసులను కాక వేరే వారిని తమ స్నేహితులుగా చేసుకోకండి మీకు తెలియకుండానే వారు మిమ్మల్ని మోసగించుట లో వెనుకాడరు , వారు ఎల్లప్పుడూ మీరు కష్టాలకు గురి కావాలనే కోరుకుంటారు వారి శత్రుత్వం వారి మాటలతోనే

వ్యక్తమైఇంది. మరియు వారి హృదయాలలో ఉన్న శత్రుత్వం మరీ ఎక్కువ మీరు జ్ఞానంపొంద గలిగితే ఆలోచించండి . మీరు వారిని ప్రేమిస్తున్నారు గాని వారు మిమ్మల్ని ప్రేమించడం లేదు మీరు పుస్తకాన్ని విశ్వసిస్తున్నారు గాని వారు విశ్వసించుట లేదు మరి వారు మీ ముందు విశ్వాసాన్ని ప్రకటిస్తారు గాని మీ వెనుక క్రోధంలో తమ వేళ్ళను నములుతారు. వారికి తెలుపండి మీరు మీ క్రోధంలోనే చావండి , అల్లాహ్ మీహృదయాలలోని గోప్యమును తెలిసిన వాడు. . మీకు సుఖం కలుగుతే వీరు బాధ పడతారు మరియు మీకు కష్టం కలుగుతే వీరు సంతోషిస్తారు(3-118 నుండి 120).

6- వారి తారీఖుల కనుగుణముగా తారీఖులు అనుసరించుట ప్రత్తేకంగా క్రిస్టమస్ .

7- వారి పండుగలలో పాల్గొనుట , వారి పండుగలలో వారికి సహాయము చేయుట వారికి సుభాకాంక్షలు తెలుపుట అటు వంటి వాటిలో పాల్గొనుట

8- వారి యొక్క ఉత్తీర్ణత పై వారికి సుభాకాంక్షలు తెలుపుట వారి విధానాలను పొగడరాదు , వారి అవిశ్వాసాన్ని ఖాతరు చేయక వారి కార్య కలాపాలలో నిమఘ్న మగుట సరి కాదు. గాని పారశ్రామి ఔనత్యంలో తప్పక పాలు పంచుకోవలెన. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَأَعِدُّوا لَهُمْ مَا اسْتَطَعْتُمْ مِنْ قُوَّةٍ

మీరు వారిని ఎదుర్కొనుటకు కావలసిన బలసామాగ్రిని సమకూర్చు కొండి (8-60).

మరియు ఇలా సెలవిచ్చాడు :

قُلْ مَنْ حَرَّمَ زِينَةَ اللَّهِ الَّتِي أَخْرَجَ لِعِبَادِهِ وَالطَّيِّبَاتِ مِنْ الرِّزْقِ قُلْ هِيَ لِلَّذِينَ آمَنُوا فِي الْحَيَاةِ الدُّنْيَا خَالِصَةً يَوْمَ الْقِيَامَةِ **7-32**

(ఓ ప్రవక్తా ) వారితో ఇలా పలకండి - అల్లాహ్ తన దాసుల కొరకు సృష్టించిన అందమైన శుభ్రమైన మరియు స్వఛ్ఛమైనవాటిని ఎవరు నిషేదించారు.ఇవి ఇహ లోకంలో విశ్వాసుల కొరకు మరియు పర లోకంలో ఒక్క విశ్వాసుల కొరకే ప్రత్తేకించ బడినవి

*(7-32).*

9- అవిశ్వాసుల పేర్లు లాంటి పేర్లు ఉంచు కొనరాదు.

10- అల్లాహ్ ను వారి క్షమాపణ కొరకు వేడు కొనరాదు. అల్లాహ్ ఇలా తెలిపెను

**مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَنْ يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا أُوْلِي قُرْبَى مِنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ الْجَحِيمِ**

వారు నరక వాసులని తెలిసిన తర్వాత బంధువులైనప్పటికీ అవిశ్వాసుల కొరకు క్షమాపణ కోరుట ప్రవక్తకు గాని ఇతర విశ్వాసులకు గాని సమంజసము కాదు *(9-113 ).*

# الاستهزاء بالدين

# ధర్మాన్ని పరిహాసమాడుట

అల్లాహ్ ఇలా తెలిపెను

وَلَئِنْ سَأَلْتَهُمْ لَيَقُولُنَّ إِنَّمَا كُنَّا نَخُوضُ وَنَلْعَبُ قُلْ أَبِاللَّهِ وَآيَاتِهِ وَرَسُولِهِ كُنتُمْ تَسْتَهْزِئُونَ

వారిని ప్రశ్నిస్తే మేము పరిహాసాలాడు తున్నాము అంటారు వారిని హెచ్చరించండి ఏమిటి

అల్లాహ్ ఆయన సూచనలు ఆయన ప్రవక్త యే మీ పరిహాసానికి ఉన్నారా." ?*(9-65).*

వాస్తవానికి ప్రవక్తపై అవతరింపబడిన ఏ విషయంలో అయినా పరిహాసమాడుట అవిశ్వాసము , అది నిజంగానే తెలియక నవ్వులాటకు పరిహాసమాడినప్పటికీ

ఇబ్నె జరీర్ , ఇబ్నె హాతిం , అబూ అష్షెఖ్ మరియు ఇతరులు ఇలా ఉల్లేఖించారు అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ ఇలా తెలిపారు - ఒకతను ఇలా పలుకు తుండగా విన్నాను - నేను వీరికండే (ముస్లింలకంటే ) ఎక్కువ ఆబద్దాలాడే వారిని మరియు పిరికి వారిని చూడలేదు అనానాడు. అక్కడ ఉన్నవారిలో ఒకతను ఈ మాటలు విని నీవు ఆబద్దీకుడివి నీవు కపటడువి . నీవన్న మాటలను ప్రవక్తకు తెలియజేస్తాను అన్నాడు . అల్లాహ్ పై సూక్తులను అవతరింప జేశాడు

అందుచే ప్రవక్తపై అవతరింపబడిన ఏ విషయంలో అయినా పరిహాసమాడుట అవిశ్వాసము. అల్లాహ్ యొక్క చట్టం విషయంలో గానీయండి లేక బహుమానాలు మరియు శిక్షల విషయంలో గానీయండి మంచిని బోధించే విషయంలో గానీయండి చెడును నివారించే విషయంలో గానీయండి లేక సలాహ్ చేసేవారిని వేళాకోళం చేయుటగాని లేక గెడ్డం పెంచిన వారిని వేళాకోళం చేయుటగాని వడ్డీ తీసు కోక పోవడం విషయంలో గాని వేళాకోళం చేయుట అవిశ్వాసము.

ఇస్లాం విషయంలో పరిహాసమాడే వారతో సొంతం తెగతెంపులు చేసు కొనుట ప్రతి ముస్లింయొక్క బాధ్యత వారు వారి సమీప బంధువు లైనప్పటకీ . లేనిచో వారు అల్లాహ్ యొక్క ఈ ఆజ్ఞ పరిమితిలో కి వచ్చే ఆస్కారము కలదు. అల్లాహ్ ఇలా తెలిపెను :

وَقَدْ نَزَّلَ عَلَيْكُمْ فِي الْكِتَابِ أَنْ إِذَا سَمِعْتُمْ آيَاتِ اللَّهِ يُكْفَرُ بِهَا وَيُسْتَهْزَأُ بِهَا فَلَا تَقْعُدُوا مَعَهُمْ حَتَّى يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ إِنَّكُمْ إِذًا مِثْلُهُمْ إِنَّ اللَّهَ جَامِعُ الْمُنَافِقِينَ وَالْكَافِرِينَ فِي جَهَنَّمَ جَمِيعًا

అల్లాహ్ ఖుర్ ఆన్ లో ఈ ఆజ్ఞలను అవతరింపజేసెను. మీరు ఎవరైనా అల్లాహ్ సూచనలను ధిక్కరిస్తుండగా లేక హేళన చేస్తుండగా విన్న ఎడల వారితో కూర్చోకండి , వారు వేరే సంభాషణ చేస్తున్నప్పుడు తప్ప లేనిచో మీరు కూడా ఆ సమయంలో వారి లాంటి వారే నిస్సంకోచంగా అల్లాహ్ సమస్త అవిశ్వాసులను మరియు సమస్త కపటులను నరకంలో జమ చేయును. *(4-140).*

## من الفرق الضالة

# మార్గ భ్రష్టులైన కొన్ని కూటములు

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు , "افترقت اليهودية" – భావం – " యూదులు 71 కూటములుగా చీలి పోయారు మరియు క్రైస్తవులు 72 కూటములుగా చీలి పోయారు మరియు నా ఉమ్మత్ (ముస్లింలు) 73 కూటములుగా చీలి పో తారు కాని ఒక్క కూటమి తప్ప మిగిలిన వారందరూ నరకంపాలౌతారు . సహాబాలు ఆ ఒక్క కూటమి ఏది అని ప్రశ్నించగా - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు - ఎవరైతే ఇప్పుడు నేను మరియు నా అనుచరులు అల్లాహ్ ను ఆరాధిస్తున్నట్లు గా అల్లాహ్ ను ఆరాధించువారు.

# الصوفية

# సూఫీలలో మూడు కూటములు గలవు

## القاديانية 1.ఖాదియాని

ఈ కూటమి 20 వ శతాబ్దంలో బ్రిటీషు వారి మద్దతు తో భారత దేశంలో అవిర్భవించింది . ఇది ముస్లింలను ఇస్లాం నుండి దూరము చేయుటకు మరియు బ్రిటీషు వారితో స్వాతంత్రము కొరకు పోరాడు తున్నవారిని స్వాతంత్ర పోరాడం లో పాల్గొన కుండా చేయడానికి ఉద్దేశించ బడినది . దీనిని ప్రారంభించుటకు బ్రిటీషు వారు ఒక మోసగాడైన మిర్జా గులాం అహమద్ ఖాదియాని అనే అతనిని ప్రేరే పించారు . మరియు అతని తర్వాత నూరుద్దీన్ ని బ్రిటీషు వారు స్వయంగా ఆ కూటమికి అధిపతిగా చేశారు .

**వారి యొక్క కొన్ని విశ్వాసములు :**

1. గులాం వాగ్దానము చేయ బడిన మసయ్య .

3. అల్లాహ్ ఉపవాసముంటాడు , సలాహ్ చేస్తాడు , నిద్ర పోతాడు మరియు మేలు కుంటాడు,వ్రాస్తాడు మరియు సంతకంచేస్తాడు ఆయనతో తప్పులు కూడా జరుగుతాయి వగైరా.

4. వారి నాయకుడిని ఆయన ( అల్లాహ్) ఆంగ్లంలో సంబోధిస్తాడు.
5. జిబ్రీల్ అలైహిస్సలాం గులాం అహమద్ గారి దగ్గరకు వహీ తీసుకొని వచ్చేడి వారు ఖుర్ ఆన్ లాగ.
6. ఖుర్ ఆన్ ప్రాతి పదికగా పరిపాలించే అధి కారము గులాం అహమద్ గారికే కలదు మరియు ఆయనకే విధేయత చూపవలెను.
7. ఖాదియాని కాని వారందరూ అవిశ్వాసులు , ఖాదియని కాని వారితో వివాహమాడినా వారు అవిశ్వాసులు.
8. ఖాదియాని మత్తు పదార్ధాలను అనుమతించెను.
9. దైవ ప్రవక్తల పరంపర ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అంతం కాలేదు . అవసరాను సారంగా అల్లాహ్ ప్రవక్తలను పంపుతాడు గులాం అహమద్ గారు కూడా ప్రవక్త
10. వారికి ఇజ్రాయిల్ తో సత్సంబంధాలు గలవు వారు వార కొరకు పాఠశాలలు ఏర్పరుస్తారు.భారత దేశంలో మరియు పాకిస్తాన్ ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

# الشيعة - షీఅ

## షియ నాలుగు కూటములు

1- షియ అల్ ముఖ్లిసూన్ వీరిలో చాలా మంది సహాబాలు కూడా ఉన్నారు . వీరెవరూ వేరే సహాబాలను దూషించలేదు . వీరు సిఫిన్ మరియు జమల్ యుద్ధాలలో అలీ రజిఅల్లాహు అన్హుతో కలిసి పోరాడ్యారు

2- షియ అత్తఫ్జీలియ వీరు అలీ రజిఅల్లాహు అన్హు అందరి సహాబాల కంటే ఉత్తమమైన వారు అంటారు మరియు వేరే సహాబాలను కాఫిర్ అనరు.

3- షియ అస్సబలఇయ ( అత్తబరఅఇయ) వీరు సహాబాలను దూషిస్తారు మరియు సల్మాన్ ఫారసి , అబూజర్ గఫ్ఫారి, మిఖ్దాద్ రిజ్ వానుల్లాహ్ , అమ్మార్ బిన్ యాసిర్ రజిఅల్లాహు అన్హుం అజ్ మఈన్ తప్ప మిగిలిన సహాబాలందిరిని కాఫిర్ మరియు మునాఫిఖ్ అంటారు.

4- వీరు 24 కూటములు 1. సబఇయ- వీరు అబ్దుల్లాహ్ బిన్ సబా (యూదుడు మరియు కపటుడు ) తో సంబంధం గల వారు . వీరు అలీ రజిఅల్లాహు అన్హు దైవ వాణి అవతరణలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు భాగస్వాములు అంటారు.2. నసీరియ - అల్లాహ్ సుబహానవు తాలా అలీ

రజిఅల్లాహు లో మరియు ఆయన సంతానంలో లీనమై ఉన్నారు అని అంటారు వీరు.

అతి ఎక్కువ సంఖ్యలో 4 కూటములు గలవు . వాటిలో సబఇయ మరియు ఇమామియ . ఇమామియ అతి పెద్ద కూటమి ఇది 39 కూటములు కలిగి యున్నది, ఈ 39 లో బాతనియ ఒకటి మరియు బాతనియ లో ఖరామిత ఒకటి.

ఈరండు కూటములు ఇస్మాయిలియా మరి వీనిలో జాఫరియా ( ఇమాం జాఫర్ సాదిఖ్ కి కలుపుతారు)

**ఇస్'నా అషరియ (12) ఇమామియ కూటమిలోనిది వారి విశ్వాసములు కొన్ని ఇవి.**

1- మన బుద్ధి ప్రకారం అల్లాహ్ పై ప్రళయ దినము ఏర్పాటు చేయుట విధి

2- రజ్ఞా అంటే ప్రళయ దినము నకు ముందు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, అలీ( హసన్ , హుసేన్) రజిఅల్లాహు అన్హుమా ఆయన సంతతి మళ్ళీ బ్రతకించ బడతారు.

3- అల్లాహ్ వారిని సమాధిలో గాని ప్రళయ దినమున గాని వారి పెద్ద చిన్న పాపములకు శిక్షించడు.

4- వీరు వారి నాయకుడు అలీ అర్రిడా ఆయన తండ్రి మూసా అల్ ఖాతిం తర్వాత ఆయన కుమారుడు ముహమ్మద్ అత్తఖి , ( అల్ జవాడ్) తర్వాత ఆయన కుమారుడు అల్ హాది,

ఆయన కుమారుడు హసన్ అల్ అస్కరి మరియు ఆయన కుమారుడు అల్ మహది ని రాబోయే మహది అని నమ్ముతారు.

5- వీరు ఇమాముల విషయంలో విభేదించరు గాని మహది మరణం రాక విషయంలో విభేదించారు వీరు భూమి పై పెరిగి పోయినపుడు వస్తారు అంటారు వీరు 255 హిజరీలో ఏర్పడ్డారు.

6- వీరు వారి ఇమాం అల్ ఖాతిం సమాధి దగ్గర ఇలా అంటారు - నీవిషయంలోనే అల్లాహ్ తన నిక్షయం మార్చు కొన్నాడు ( అంటే ఆయన తండ్రి తర్వాత ఆయన పెద్ద సోదరుడు ఇస్మాయీల్ ఇమాము కావాలి గాని ఆయన తండ్రి కంటే ముందే మరణించారు అందుచే ఈయన కొరకు అల్లాహ్ తన నిక్షయం మార్చు కొన్నాడు అంటారు) వారు తప్ప మిగిలిన ముస్లింలందరూ నరకానికి వెళ్తారు అంటారు .

7- అర్రవాఫిజా- వీరు అబూబకర్ , ఉమర్ రజిఅల్లాహు అన్హుమాల యొక్క ఖిలాఫత్ ను నిరాకరించారు. వారు జైద్ బిన్ అలీ బిన్ హుసేన్ బిన్ అలీ బిన్ అబీ తాలిబ్ ని అనుసరించే వారు ఆయన అబూబకర్ , ఉమర్ రజిఅల్లాహు అన్హుమా లను గౌరవిస్తున్నారని తెలిసి నపుడు వారు ఆయనను నిరాకరించారు . అందు చే ఆయన వారిని -రవాఫిజా -( నిరాకరించినవారు) అన్నారు

*****